ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్త

ఖైదీలు – ఉప కారాగారం, కమలాపురం, కడప జిల్లా – గాజుల ఉదయ్ కుమార్ @ మహేష్ S/o బ్రహ్మయ్య, ఖైదీ నెంబర్.392 - పెరోలు (15) రోజులు రోజులు పొడగింపు - ఉత్తర్వుల సుంజూరు చేయడమైనది.

ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెంబర్. 1214 తేదీ: 23.12.2022

ఈ క్రింది వాటిని చూడండి:-

1. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్. 1076 , ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ:19.11.2022.
2. గాజుల ఉదయ్ కుమార్ @ మహేష్ S/o బ్రహ్మయ్య, ఖైదీ నెంబర్.392 వారి యొక్క దరఖాస్తును, శ్రీ కాటసాని రామి రెడ్డి, ఎం.ఎల్.ఏ, 140 - బనగానపల్లి నియోజకవర్గం, కర్నూల్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ వారి ద్వారా తేదీ: 12.12.2022.

-000-

ఉత్తరువు :-

1973, క్రిమినలు ప్రొసీజరు కోడు (1974లో 2వ కేంద్ర చట్టం) లోని 432వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రత్యేక కేసుగా భావించి ఏ.పి.ప్రిజన్స్ రూల్స్, 1981లోని రూల్ 17 మరియు రూల్ 21 ని సడలిస్తూ, ఉప కారాగారం, కమలాపురం, కడప జిల్లాలో ఉంచిన గాజుల ఉదయ్ కుమార్ @ మహేష్ S/o బ్రహ్మయ్య, ఖైదీ నెంబర్.392 శిక్ష పడిన ఖైదీకి అమలు చేయాల్సిన శిక్షను పైన పేర్కొన్న జి.ఓ.ఆర్.టి.నెంబర్.1076, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ:19.11.2022 లో మంజూరయిన పెరోలు కాలం ముగిసిన తేదీ 24.12.2022 నుండి 07.01.2023 అనగా (15) రోజులు వరకు అమలు కాకుండా ఇందుమూలంగా నిలుపుదల చేయడమయినది మరియు తదుపరి పెరోలు పొడగింపు ఉత్తర్వులు ఇవ్వబడవు. ఈ నిలుపుదల ఆయన మీద ఎలాంటి ప్రతికూల నిపేదిక లేకుండా వుండడం, తదితర మామూలు నిబంధనలకు లోబడివుండాలి. గడువు తేదీనాడు ఆయన కారాగారానికి రిపోర్టు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

2. పై ఖైదీ, గడువు తేదీనాడు కారాగారానికి వచ్చి తనకు తాను లొంగిపోనియెడల, ఆయనను అరెస్టుచేసి కారాగారానికి పంపవలసినదిగా సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, నంద్యాల జిల్లా వారిని ఆదేశించడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట)

హరీష్ కుమార్ గుప్త

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

ఈ క్రింది వారికి :-

పర్యవేక్షణాధికారి, ఉప కారాగారం, కమలాపురం, కడప జిల్లా .

సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, నంద్యాల జిల్లా.

జిల్లా ప్రొబేషను అధికారి, బాలల సంక్షేమం, సంస్కరణలు, సర్వీసులు

మరియు వీధి బాలల సంక్షేమ శాఖ, నంద్యాల జిల్లా.

జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్,సి.ఎన్.ఆర్.పారడైస్,ఎన్.హెచ-5, సర్వీసు రోడ్,

తెనాలి ఫ్లైఓవర్ జంక్షన్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503, ఆంధ్ర ప్రదేశ్.

నకలు ప్రతి: గాజుల ఉదయ్ కుమార్ @ మహేష్ S/o బ్రహ్మయ్య, ఖైదీ నెంబర్.392,

Dr.No.3-540, రోజకుంటవీధి, నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా.

// ఉత్తరువు ద్వారా పంపడమైనది //

SC/SF

విభాగాదికారి